నేటి దినపత్రిక
# సూర్య
ఉత్తరాంధ్ర
గురువారం
7-12-2023
పేజీలు 8
విశాఖ - అనకాపల్లి - అల్లూరి - మన్యం
విజయనగరం
శ్రీకాకుళం



## 'హయగ్రీవ'పై ఆర్థిక లావాదేవీలు జరపొద్దు!

### ఏపీ హైకోర్టు ఆదేశాలు



విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్: విశాఖ శివారు ఎండాడలో అనాథలు, వృద్ధుల కోసం కేటాయించిన 12.51 ఎకరాల హయగ్రీవ భూములకు సంబంధించి ఏపీ హైకోర్టులో బుధవారం విచారణ జరిగింది. ఆ భూముల లావాదేవీలపై పలు ఆరోపణలు గుప్పిస్తూ జనసేన కార్పొరేటర్ పీతల మూర్తి యాదవ్, టీడీపీ మాజీ ఎమ్మెల్యే పల్లా శ్రీనివాస్ కోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఆ భూ కేటాయింపు రద్దుకు సంబంధించి జిల్లా కలెక్టర్ ఇచ్చిన నివేదికపై ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో రెండు నెలల్లో తెలియజేయాలని హైకోర్టు సూచించింది. అప్పటి వరకు హయగ్రీవ భూముల విషయంలో ఎలాంటి ఆర్థిక లావాదేవీలూ జరపొద్దని ఈ సందర్భంగా హైకోర్టు ఆదేశించింది.

### యువగళం పాదయాత్ర ముగింపు స్థల పరిశీలన చేసిన

## మంత్రులు గంటా, బండారు



విశాఖపట్నం, డిసెంబర్ 5, మేజర్‌న్యూస్: టీడీపీ యువనేత నారా లోకేష్ బాబు చేపట్టిన యువగళం పాద యాత్ర విశాఖ జిల్లాలో ముగింపు జరుగుతున్న నేపథ్యంలో సభ ప్రాంగణం ఎంపిక చేయడానికి బుధవారం మాజీ మంత్రి, ఉత్తర నియోజకవర్గం శాసనసభ్యులు గంటా శ్రీనివాసరావు, మాజీ మంత్రి బండారు సత్య నారాయణమూర్తి, ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబు, ఎమ్మెల్సీలు వేపాడ చిరంజీవిరావు, దువ్వారపు రామారావు, మాజీ ఎమ్మెల్యేలు పల్లా శ్రీనివాసరావు, గండి బాబి కలిసి భీమిలి పరిధిలోని ఓజోన్ వ్యాలీ నెల్లిమర్ల నియోజకవర్గం రాజపులోవ పోలిపిల్లి ప్రాంతాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఇంకా టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి పాశర్ల ప్రసాద్, భీమిలి నియోజకవర్గ ఇన్చార్జ్ కోరాడ రాజబాబు, ఉత్తర నియోజకవర్గం ఇన్చార్జ్ చిక్కాల విజయబాబు, నెల్లిమర్ల టీడీపీ ఇంచార్జ్ బంగారు రాజు, ఉన్నారు.

## రైతులకు అండగా ప్రభుత్వం



ఏ ఒక్క రైతుకూ నష్టం జరగకుండా భరోసా కల్పించాలి -అన్ని గ్రామాల్లో సాధారణ పరిస్థితులు పునరుద్ధరించాలి- జిల్లా కలెక్టర్‌లతో సీఎం వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి- పంటలను కాపాడేందుకు అన్ని చర్యలు చేపడతాం : జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి

విజయనగరం బ్యూరో, డిసెంబరు 6, మేజర్ న్యూస్: రాష్ట్రంలో మిగ్‌జాం తుఫాను కారణంగా పంటలు నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం అన్నివిధాలా ఆదుకుంటుందని, వారికి అండగా నిలుస్తుం దనే భరోసాను కల్పించాలని ముఖ్యమంత్రి శ్రీ వై.ఎస్.జగన్ మోహన్‌రెడ్డి జిల్లా కలెక్టర్‌లను ఆదేశించారు. ఖరీఫ్ లో సాగుచేస్తున్న పంటలను కాపాడేందుకు అవసరమైన అన్ని చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి జిల్లా కలెక్టర్‌లు, ఎస్.పి.లతో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్సులో చెప్పారు. పంటపొలాల్లో నీరు నిల్వ

మిగతా 2లో

## లీజుకు ఫార్మసీ సర్టిఫికెట్లు!

### 'జనరిక్' ముసుగులో వ్యాపారుల దందా



విశాఖపట్నం, డిసెంబర్6, మేజర్‌న్యూస్: నగరంలో 'జనరిక్' ముసుగులో వ్యాపారులు కొత్త దందా మొదలెట్టారు. ఎక్కడపడితే అక్కడ అధిక సంఖ్యలో దుకాణాలు ఏర్పాటు చేస్తుండడంపై అనుమానాలొస్తు న్నాయి. పేదలకు తక్కువ ధరలకే బ్రాండిడ్ మందుల్నీ అందజే యాలనే కేంద్ర ప్రభుత్వ లక్ష్యానికి అధికారులూ తూట్లు పొడుస్తున్నారు. వ్యాపారులకు సహకరిస్తూ జేబులు నింపుకొంటున్నారు. అంతేకాకుండా జనరిక్ మందుల ముసుగులో నకిలీ మందుల్ని విక్రయిస్తూ వారి వ్యాపారాన్ని మూడు పూవులు, ఆరు కాయలుగా చేసుకుంటున్నారు. ఈ క్రమంలో వ్యాపారులు మరో అడుగు ముందుకేసి ఫార్మసీ సర్టిఫికెట్లను లీజుకు తీసుకొని భాగస్వామ్యం పేరిట ఒకే యజమాని నాలుగైదు జనరిక్ షాపుల్ని ఏర్పాటు చేస్తున్నారు. వీరికి లైసెన్సుల మంజూరీపై అధికారుల నియంత్రణ లేకపోవడంతో వ్యాపారులు ఇష్టానుసారం

మిగతా 2లో

## సీఓసీలో తుఫాన్ ప్రభావిత ప్రాంతాల పరిశీలన

### ఎప్పటికప్పుడు యంత్రాంగాన్ని అప్రమత్తం చేసిన 'గ్రేటర్' కమిషనర్ సాయికాంత్ వర్మ



విశాఖపట్నం, డిసెంబర్6, మేజర్‌న్యూస్: మిచౌంగ్ తుఫాన్ కారణంగా నగరంలో జరిగే అవాంచనీయ సంఘటనలను తెలుసుకునేందుకు జివిఎంసి నందు సిటీ ఆపరేషన్ సెంటర్ ను జివిఎంసి కమిషనర్ సీఎం సాయి కాంత్ వర్మ బుధవారం ఉదయం పరిశీలించారు. జివిఎంసి ప్రధాన కార్యాలయం సిటీ ఆపరేషన్ సెంటర్(సి.ఓ.సి) నందు నగరంలో గల రైల్వే స్టేషన్, కొబ్బరి తోట, డాల్ఫిన్ జంక్షన్, ఫిషింగ్ హార్బర్, కాన్వెంట్ జంక్షన్, హనుమంతువాక, గోపాలపట్నం, తాటిచెట్లపాలెం, సత్యం జంక్షన్ తదితర ప్రదేశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ సి.ఓ.సి సిబ్బందితో మాట్లాడుతూ, మిచౌంగ్ తుఫాన్ కారణంగా విశాఖ నగరంలో ఏకధాటిగా వర్షాలు కురుస్తున్నందున రోడ్లపై, పలు కూడళ్ళలో చెట్లు విరిగపడటం వలన అడ్డంకులు, కాలువలలో, గెడ్డలలో వ్యర్థాలు చేరి వర్షపు నీరు నిల్వలు వంటి అవాంఛనీయ సంఘటనలు తలెత్తే అవకాశం ఉన్నందున నిరంతరం కెమెరాల ద్వారా పరిశీలించి ఎప్పటికప్పుడు అధికారిక వాట్సాప్ గ్రూపులో అధికారులకు సమాచారాన్ని తెలియజేయాలని సిఓసి సిబ్బందిని

మిగతా 2లో

## నేడు విశాఖలో పవన్ కళ్యాణ్ పర్యటన



విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ గురువారం నగరంలో పర్యటించనున్నారు. ఎస్ రాజా గ్రౌండ్‌లో జనసేన బహిరంగ సభ జరగనుంది. ఈ సభలోనే ప్రముఖ కాంట్రాక్టర్ సుందరపు వెంకట సతీష్ కుమార్ పార్టీలో చేరనున్నారు. ఆయనతో పాటు ఇద్దరు వైసీపీకి చెందిన

మిగతా 2లో

## పోలీసు-శాఖలో కీలకంగా హెంగార్డు సేవలు

### విజయనగరం జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్వీన్-ఘనంగా 61వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవం-పోలీసుశాఖకు హెరీంగార్డు చేస్తున్న సేవలను కొనియాడిన జిల్లా అదనపు ఎస్పీ



విజయనగరం క్రైమ్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:61వ హెూంగార్డు ఆవిర్భావ దినోత్సవంను శ్రీ దేవీ దండుమారమ్మ కళ్యాణ మండపంలో డిసెంబరు 6నఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు ఎస్పీ అస్మా ఫర్వీన్ ముఖ్య అతిధిగా హాజరై, హెరీంగార్డునుండి గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు ఎస్పీ అస్మా ఫర్వీన్ మాట్లాడుతూ – పోలీసు వ్యవస్థలోహెరీంగార్డు ఒక భాగమై పోలీసులు నిర్వహించే అన్ని రకాల విధులును హెరీంగార్డు నిర్వహిస్తూ, జిల్లా పోలీసుశాఖలోకీలకంగా పని చేస్తున్నారన్నారు. పోలీసులు నిర్వహించే బందోబస్తులు, ముఖ్య వ్యక్తుల భద్రత, శాంతిభద్రతలు, ట్రాఫిక్‌మరియు వివిధ విభాగాల్లో హెరీంగార్డులు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తున్నారన్నారు. అంతేకాకుండా, పోలీసుఉద్యోగుల వలే హెరీంగార్డు సాంకేతిక పరిజ్ఞానంను కూడా పెంపొందించుకొని, కంప్యూటరు ఆపరేటర్లగా, డ్రైవర్లుగాపని చేస్తున్నారన్నారు. హెరీంగార్డులు నీతి, నిజాయితీ, అంకితభావంతో పని చేసి జిల్లా పోలీసుశాఖకు మంచి పేరునుతీసుకొని రావాలని, తద్వారా రాష్ట్ర పోలీసుశాఖకు కూడా మంచి కీర్తిని తీసుకొని వచ్చే విధంగా పని చేయాలన్నారు.విధి నిర్వహణ నిమిత్తం ఇతర ప్రాంతాలకు వెళ్ళి పని చేయాల్సి వచ్చినపుడు ఒక మంచి అవకాశం లభించిందన్ననూతనోత్సహంతో పని చేయాలన్నారు. అలా చేయడం వలన మనలో నిరాశ, నిస్పృహలు చోటు చేసుకోవని, విధులనుమరింత ఉత్సాహంగా, నైపుణ్యంతో నిర్వహించే అవకాశం ఉంటుందన్నారు. హెరీంగార్డు సంక్షేమానికి జిల్లా ఎస్పీ,తాను కట్టుబడి ఉన్నామని, ఏ అవసరం వచ్చిన తమ దృష్టికి తీసుకొని వస్తే, వెంటనే వాటిని పరిష్కరించేందుకు చర్యలుచేపడతామన్నారు. హెరీంగార్డు సంక్షేమంలో భాగంగా కో–ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ ఏర్పాటు చేసుకున్నామని,సర్వీసులో ఉంటూ ప్రమాద లేదా అనారోగ్య కారణాలతో మృతి చెందిన హెరీంగార్డు కుటుంబాలను, ఉద్యోగ విరమణచేసిన వారిని ఆర్థికంగా ఆదుకొనేందుకు "చేయూత"ను అందిస్తున్నామన్నారు. రాజ్యాంగబద్ధంగా విధులు నిర్వహించి,ప్రజలకు సహాయకారిగా మెలగాల్సిందిగా హెరీంగార్డులకు అదనపు ఎస్పీ అస్మా ఫర్వీన్ పిలుపునిచ్చారు.దిశ డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు మాట్లాడుతూ – ప్రతిభ ఉంటే ఏ స్థాయిలో పని చేసినా మంచి గుర్తింపులభిస్తుందన్నారు. కావున, ఎవ్వరూ కూడా క్రింది స్థాయి వ్యక్తులమన్న నిరాశ అవసరం లేదని, మీలో దాగివున్నప్రతిభను వెలికితీస్తే, తప్పనిసరిగా మంచి గుర్తింపు లభిస్తుందన్నారు.ఎఆర్ డిఎస్పీ యూనివర్స్ మాట్లాడుతూ – పోలీసులు నిర్వహించే ఏ రకమైన విధులనైనా హెరీంగార్డునిర్వహించగలరన్నారు. పోలీసులంతా ఒకటే కుటుంబమని, ఎటువంటి కష్టతరమైన విధులనైనా సమర్ధవంతంగానిర్వహించి, పోలీసు వ్యవస్థకు మంచి పేరు తీసుకొని రావాలన్నారు.అనంతరం, విధి నిర్వహణలో ప్రతిభ కనబర్చిన హెరీంగార్డుకు అదనపు ఎస్పీ అస్మా ఫర్వీన్ ప్రశంసాప త్రాలను, జ్ఞాపికలను బహూకరించారు. హెరీంగార్డు పరేడ్ కమాండరుగా ఎం. శివ సంతోష్ వ్యవహరించారు.హెరీంగార్డు ఆవిర్భావ దినోత్సవ సందర్భంగా అదనపు ఎస్పీ పావురాన్ని ఎగురవేసి, ర్యాలీని ప్రారంభించారు.శ్రీ దండుమారమ్మ కళ్యాణ మండపం నుండి కలెక్టరు ఆఫీసు వరకు హెరీంగార్డు ర్యాలీ నిర్వహించి, హెరీంగార్డువిధులు, సేవలు పట్ల ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో ఎఆర్ డిఎస్పీ యూనివర్స్, డిఎస్పీలు ఆర్.శ్రీనివాసరావు, ఆర్. గోవిందరావు, డి. విశ్వనాథ్,వీరకుమార్, సిఐలు కే.కే.వి. విజయనాథ్, ఈ. నర్సింహమూర్తి, ఆలు గోపాల నాయుడు, శ్రీనివాసరావు, రమణమూర్తి,డిపిఓ

మిగతా 2లో

## కుండపోత వర్షం



విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్: విశాఖ నగరాన్ని వర్షం ముంచెత్తింది. మిచాంగ్ తుఫాన్ ప్రభావంతో ఎడతెరిపిలేని కుండపోత వర్షం కురుస్తుంది. భారీ వర్షాలకు నగరం అతలాకుతలమైంది.లోతట్టు ప్రాంతాలు జలమయమ య్యాయి. ప్రధాన రహదారులు నీటిలో మినిగిపోయాయి. రాత్రి నుంచి దంచి కొట్టిన వర్షానికి జన జీవనం స్తంభించింది. వర్షపు నీటికి తోడు డ్రైనేజీలు పొంగిపొర్లడంతో రోడ్లన్నీ చిత్తడిగా మారాయి. ప్రధాన రహదారులు జలమయంగా మారడంతో పాటు లోతట్టు ప్రాంతాలను వరద నీరు ముంచెత్తింది. పలు ప్రాంతాల్లో వర్షంనీరు రోడ్లపై నిలవడంతో ట్రాఫిక్ జామ్ ఏర్పడింది. రోడ్లపై వర్షపు నీరు నిలిచి పోవడంతో వాహనదారులు అవస్థలు పడ్డారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

## రైతులను వెంటనే సీఎం ఆదుకోవాలి

### మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు డిమాండ్

విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో ఒక ప్రక్క కరువు విలయతాండం చేస్తుంటేదానికి తోడు మీచాంగ్ తుఫాను వలన రైతులు తీవ్ర నష్టపోయారని పంటలన్నీ సర్వ నాశనం అయ్యాయని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్న పాత్రుడు తెలిపారు. తుఫాను కారణంగా వరి రైతులు .ఆక్వా రైతులు జాలర్లు గృహాలు కోల్పోయిన వారికి వెంటనే సహాయం అందించాలని కోరారు. వర్షాల కారణంగా తినడానికి తిండి వసతి కోల్పోయి కనీసం మంచినీరు కూడా లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని కూలిపోయిన వాటికి నష్టపరిహారం చెల్లించాలని గృహాలు నిర్మించాలని తెలిపారు. గత తెలుగుదేశం ప్రభుత్వం ఇచ్చిన జీవోలు ప్రకారం పెరిగిన రేట్లు ప్రకారం రైతులకు సహాయం అందించాలని ఆయన కోరారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా ఒక మంచి కార్యక్రమం చేసి ప్రజలు మనల్ని పొందాలని తెలిపారు.

### తుఫాన్ బాధిత రైతులకు

## అన్ని విధాల అండగా ఉంటాం

### -నష్ట నివారణ చర్యలు వేగవంతం

### - పార్వతీపురం జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్





పార్వతీపురం, డిసెంబర్ 6, మేజర్ న్యూస్: మిచాంగ్ తుఫాన్ నేపథ్యంలో రాష్ట్రంలో నష్టపోయిన రైతులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అండదండలు అందించి ఆదుకోవాలని తుఫాన్ నష్ట నివారణ చర్యలు సకాలంలో చేపట్టి ప్రజలకు అండగా నిలబడాలని రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జిల్లా స్థాయి అధికారులకు దిశా నిర్దేశం చేశారు. తుఫాన్ ప్రభావం తగ్గుముఖం చేపట్టిన నేపథ్యంలో అనంతర చర్యలపై జిల్లా స్థాయి అధికారులతో బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సీఎం సమీక్ష ద్వారా రా జిల్లాలో తుఫాన్ ప్రభావం మూలంగా జరిగిన ఆస్తి ప్రాణ పంట నష్టాలపై స వివరాలు అడిగి తెలుసుకున్నారు. అన్ని శాఖల అధికారులు గత ఐదు రోజులుగా తుఫాను నేపథ్యంలో చేపట్టిన ముందస్తు చర్యలు వాటి ఫలితాలు ప్రభావం పై సుదీర్ఘ సమీక్షించారు. ప్రభుత్వ యంత్రాంగం పలు శాఖల సమన్వయంతో ముఖ్యంగా వ్యవసాయము వైద్యము పశుసంవర్ధక శాఖ రోడ్లు భవనాలు తదితర శాఖలు వారి పరిధిలో జరిగిన నష్టం పై నివేదికలు తయారుచేసి కలెక్టర్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. తుఫాన్ మూలంగా దెబ్బతిన్న నర్సరీ రైతులకు 80 శాతం రాయితీతో విత్తనాలు సమకూరుస్తామని హామీ ఇచ్చారు తుఫాన్ అనంతరం గ్రామాల్లో అపరిశుధ్య నెలకొని ప్రజలు రోగాల బారిన పడకుండా అంటూ వ్యాధులు ప్రబలకుండా వైద్య శాఖ తగు జాగ్రత్తలు పాటించి ముందుకు పోవాలని అన్నారు.తుఫాను నష్ట అంచనాలను తక్షణం చేపట్టాలి–జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్..నిజం తుఫాను మూలంగా జిల్లాలో అన్ని శాఖలు సమన్వయంతో ముందుకు పోయి జరిగిన నష్టం పై అంచనాలను తక్షణం తయారుచేసి నివేదికలను సమర్పించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ ఆదేశించారు బుధవారం సీఎం జగన్ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా స్థాయి అధికారులతో తుఫాన్ పై

మిగతా 2లో

### గంపగుత్తు దరఖాస్తులిస్తే

## క్రిమినల్ చర్యలు



శ్రీకాకుళం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్: ఓటర్ల జాబితాలో సవరణల కోసం జరుగుతున్న ప్రక్రియలో ఎవరైనా గంపగుత్తు దరఖాస్తులిస్తే క్రిమినల్ చర్యలు తప్పవని జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్ అన్నారు. పరిపూర్ణమైన ఓటర్ల జాబితా తయారు చేయడానికి జిల్లా యంత్రాంగం క్షేత్ర స్థాయి నుంచి ఎంతో నిబద్ధతతో పని చేస్తున్నదని, పార్టీల బూత్ స్థాయి ఏజెంట్లు కూడా సమన్వయంతో పని చేస్తే చిన్న చిన్న తప్పిదాలకు సైతం ఆస్కారం ఉండదని చెప్పారు.జాయింట్ కలెక్టర్ ఎం.నవీన్ తో కలిసి కలెక్టర్ కార్యాలయంలో రాజకీయ పార్టీల 21వ జిల్లా స్థాయి సమావేశంలో బుధవారం ఉదయం ఆయన మాట్లాడారు.ఓటర్ల జాబితా విడుదల చేసిన తర్వాత తమ తమ పార్టీకి చెందిన ఓట్లు గల్లంతయ్యాయని, గంపగుత్తగా దరఖాస్తులు స్వీకరిస్తున్నారంటూ కొందరు

మిగతా 2లో

## కేకే లైన్ లో విరిగిపడిన కొండ చరియా

### ఒక ఇంజన్ రెండు బోగీలో ధ్వంసం



విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్: తుఫాన్ దాటికి కొత్తవలస కిరొండోల్ కేకే లైన్లో శివలింగపురం రైల్వే స్టేషన్ వద్ద విశాఖ నుండి కిరొండోల్ కు వెళ్తున్న గూడ్స్ రైలు పై భారీకొండ చర్య విరిగిపడడంతో గ్రూడ్స్ రైలు కు ముందు భాగంలో భారీ బండరాయి దొర్లుకొని వచ్చి రైలు ఇంజన్ కు ఢీ కొట్టడంతో ఒక ఇంజన్ రెండు వ్యాగన్లు ధ్వంసమయ్యాయి అయితే కొత్తగా నిర్మిస్తున్న రెండోవ ట్రాక్ కు సంబంధించిన రోడ్డుపై ఉన్న కొండ చర్య జారి పడటంతో ఈ సంఘటన చోటుచేసుకుందని దీంతో రైల్వే శాఖ



మిగతా 2లో

సూర్య
అనకాపల్లి-అల్లూరి

## రైల్వే స్టేషన్ జంక్షన్ లో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం

**అనకాపల్లి, డిసెంబర్ 6,మేజర్‌న్యూస్:** అనకాపల్లి రైల్వే స్టేషన్ జంక్షన్ ఆది ఆంధ్ర సంఘం ఆధ్వర్యంలో నవభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 67 వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిదిగా హాజరైన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి సబ్బవరపు గణేష్ ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం గణేష్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయ సాధనకు ఈ దేశ ప్రజలందరూ ఆచరించాలని రాష్ట్ర ప్రభుత్వాలు ఉచిత పథకాలు కాకుండా నాణ్యమైన విద్యను అందించాలని తద్వారా ఈ దేశ యువత విద్యాపరంగా ఎన్నో విజయాలు సాధిస్తారని గణేష్ తెలిపారు. అనంతరం సంఘం వారు ముద్రించిన డాక్టర్ అంబేద్కర్ పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సంఘం అధ్యక్షులు లంబ రాజేంద్రప్రసాద్, కార్యదర్శి పోతల శ్రీనివాస్, గిలకల అప్పారావు, పందిరి దయాల్ రాజ్, పొట్ల పూర్ణచంద్రరావు, సిమిటి రామకృష్ణ, కూరాకుల దేవి ప్రసాద్, మాట్లాడుతూ తెరపల్లి మణికుమార్, బెల్లాన శ్రీనివాస్, గొర్లి ఈశ్వరరావు , పందిరి నర్సింగరావు, గొర్లి నూకరాజు, జై భీమ్ యూత్ యువకులు పాల్గొన్నారు

## దేశానికే దార్శనికుడు బి.ఆర్.అంబేద్కర్

### జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి



**అనకాపల్లి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతీయ సమాజానికి దార్శనికుడని జిల్లా కలెక్టర్ రవి పట్టన్ శెట్టి కొనియాడారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమంలో ఆయన అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విద్యావేత్తగా రాజ్యాంగ నిర్మాతగా, న్యాయవాదిగా, సామాజిక సంస్కర్తగా బహుముఖ ప్రజ్ఞాశాలిగా ఆయన పేరుగాంచారన్నారు. రాజ్యాంగ నిర్మాతగా ఆయన పేరు చరిత్ర లో పదిలంగా ఉంటుందన్నారు. దళితులు, మహిళలు, కార్మికుల హక్కుల కోసం అలుపెరుగని పోరాటం చేసిన యోధుడు అంబేద్కర్ అన్నారు. సమస్యలను ఎదిరించాలంటే చదువొక్కటే మార్గమని భావించారన్నారు. స్వాతంత్ర భారతావనికి తొలి న్యాయశాఖ మంత్రి గా అమూల్యమైన సేవలు అందించారని అంబేద్కర్ కలలు కన్న సమ సమాజ నిర్మాణానికి మన వంతుగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బి. దయానిధి, సిపిఓ జి రామారావు, సోషల్ వెల్ఫేర్ డిడి అజయ్ బాబు, డివిఎంసి నెంబర్ బి. అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను కారణంగా నాతవరం రైతులకు తీవ్రంగా నష్టం



**నాతవరం, డిసెంబర్ 6, మేజర్ న్యూస్ :** మీచాంగ్ తుఫాను కారణంగా నాతవరం మండలంలోని వరి రైతులకు తీవ్రంగా నష్టపోయారని మండల బీజేపీ అధ్యక్షుడు లాలం వెంకట రమణా రావు విచారం వ్యక్తం చేశారు . . వరి పంట చేతుక్కొచ్చే కాలంలో ఈ మూడు రోజుల తుఫాను ప్రభావం వల్ల నాతవరం మండలంలోని అనధికార లెక్కల ప్రకారం సుమారుగా 20 వేల హెక్టార్లలో పంటనష్టం జరిగింది అని అన్నారు . రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు సమగ్రమైన పంట నష్టం అంచనా వేసి హెక్టారుకు 30 వేల రూపాయలు ఇచ్చి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు .

## బిజెపి కార్యాలయంలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**అనకాపల్లి, డిసెంబర్ 6,మేజర్‌న్యూస్:** భారతీయ జనతాపార్టీ అనకాపల్లి జిల్లా కార్యాలయంలో ఎస్సి మోర్చా అద్యక్షులు కొండబాబు మాష్టారు అద్వర్యం లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వర్ధంతి కార్యక్రమం జరిగింది. ఈసందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరరావు మాట్లాడుతూ ఆ మహనీయుని ఆశయాలకు అనుగుణంగా దేశ ప్రదాని నరేంద్ర మోడీ పాలన కొనసాగిస్తూ దేశాన్ని ప్రగతిపదంలో నడుపుతూ అనగారిన వర్గాలవారికి సంక్షేమ పదకాలను అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి అసెంబ్లీ కన్వీనర్ బొడ్డేడ నాగేశ్వరరావు , జిల్లా ప్రధాన కార్యదర్శి చదరం నాగేశ్వరరావు , రాష్ట్ర ఓబిసి మోర్చా కార్యదర్శి కర్రి రామకృష్ణ, జిల్లా ఉపాధ్యక్షులు ఉడా రమేష్ , జిల్లా కార్యదర్శి ఓరుగంటి నాగమణి , మండల అద్యక్షులు వి నర్సింగ్ యాదవ్ , కపిరి తాతారావు , సీనియర్ నాయకులు దూలం బూసిరాజు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అనకాపల్లిలో అర్జున్ అవార్డు గ్రహీత అకుల శ్రీజ తల్లిదండ్రులు ప్రవీణ్ కుమార్ సుధ లకు సత్కారం

**అనకాపల్లి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** అనకాపల్లిలో అర్జున్ అవార్డు గ్రహీత, ఆకుల శ్రీజ తల్లిదండ్రులు ఆకుల ప్రవీణ్ కుమార్-సుధ లను బుధవారం ఘనంగా సత్కరిం చారు. గవర సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు బుద్ధ భూలోక నాయుడు, నూకాంబికా దేవస్థానం మాజీ చైర్మన్ బొడ్డేడ అప్పారావు, కొణతాల ఉమా , లోటస్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు విల్లూరి రాజేష్ , జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ వార్డు గ్రహీత కొణతాల పణి భూషణ్ శ్రీధర్, గ్రీన్ క్లబ్ సభ్యులు, గౌరీ సంఘఅయ్యప్ప స్వామి దేవస్థానం స్వామీలు అందరూ అనకాపల్లి మూలాలు కలిగిన కుటుంబం నుండి అంతర్జాతీయ స్థాయికి టేబుల్ టెన్నిస్ క్రీడారంగంలో ఎదిగిన శ్రీజ రాష్ట్రానికి దేశానికి ఎంతో పేరు ప్రఖ్యాతలు తీసుకొచ్చినందుకు శ్రీజ తల్లిదండ్రులు ప్రవీణ్ కుమార్ సుధ లకు చిరు సత్కారం గావించినట్లు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీజ ప్రతిభ పట్ల అందరం ఎంతో గర్విస్తున్నామన్నారు. శ్రీజ మరింత ఉన్నత స్థాయికి ఎదిగి త్వరలో జరుగు ఒలింపిక్స్ లో భారతదేశం తరుపున నుండి బంగారు పతకం సాధించాలని కోరుకుంటున్నామన్నారు. కాగా అర్జున్ అవార్డు గ్రహీత శ్రీజ కు పలువురు అభినందనలు వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కొణతాల ఉమామహేశ్వరరావు, స్వరూప రాణి, డాక్టర్ కొణతాల రామలింగ స్వామి మెమోరియల్ ట్రస్ట్ నిర్వాహకురాలు కొణతాల లక్ష్మీపార్వతి,, పెంటకోట సురేష్ కుమార్, జగన్, దాడి బుజ్జిబీ బి సంతోష్, గంగాధర్, ఆళ్ల నాయుడు, నానాజీ తదితరులు పాల్గొన్నారు. ఇదిలావుంటే ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ అనకాపల్లి ఎప్పుడు ప్రతిభను ప్రోత్సహిస్తుందని, క్రీడారంగంలో పేరు ప్రఖ్యాతలు సాధించిన ఎందరో క్రీడాకారులకు శ్రీజ స్ఫూర్తిని కలగజేసారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆకుల శ్రీజ తల్లిదండ్రులు ప్రవీణ్ కుమార్-సుధ దంపతులు అనకాపల్లి లోని చదువుకొని, హైదరాబాద్ లో స్థిరపడిన సొంత ఊరు నుండి సత్కారం అందుకోవడం తమ అదృష్టమని అందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం



**పాయకరావుపేట డిసెంబర్ 6 మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత,ప్రపంచ మేధావి,బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం పాయకరావుపేట తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి పల్లా విలియం కేరి ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు,పట్టణ అధ్యక్షుడు పెది రెడ్డి శ్రీను,గుల్ల నాగరాజు,వేములపూడి అప్పారావు, బోడపాటి శ్రీను,మంజులూరి దుర్గాప్రసాద్,చిరుకూరి పేర్రాజు తదితరులు పాల్గొన్నారు.

## తుఫాను ప్రభావిత ప్రాంతంలో తక్షణ సహాయం

### జిల్లా అధికారులకు కలెక్టర్ రవి పట్టన్ శెట్టి ఆదేశాలు

**అనకాపల్లి, డిసెంబరు 6, మేజర్ న్యూస్:** జిల్లా కలెక్టర్ జిల్లాలోని మండల ప్రత్యేక అధికారులు తాసిల్దార్లు ఎంపీడీవోలతో వెబ్ ఎక్స్ నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈరోజు రేపు కూడా అప్రమత్తంగా ఉండాలని, సహాయ కార్యక్రమాలు నిరంతరం కొనసాగాలని ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల వారికి పరిస్థితిని వివరించి శిబిరాలకు చేర్చాలన్నారు. శిబిరాలలో పూర్తిస్థాయి ఏర్పాట్లు, నాణ్యమైన భోజనాలు అందాలన్నారు. ఎవరికైనా అనారోగ్య సమస్యలు అయితే వెంటనే వైద్య శిబిరాలకు తరలించాలన్నారు. ప్రజలకు ధైర్యం చెప్పి పూర్తిగా వరద ప్రభావం తగ్గిన తరువాతే వారి ఇంటికి పంపించాలని ఆదేశించారు.



తుఫాను ప్రభావం తగ్గిన తర్వాత అందరికీ రేషన్ అందజేయాలని కార్డు లేకపోయినప్పటికీ రేషన్ అందించాలని ఆదేశించారు.

## 600 ఎకరాల్లో తడిసి ముద్దయిన వరి పంటలు



**దేవరాపల్లి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్ :** మిచాంగ్ తుఫాన్ ప్రభావంవల్ల రైతన్నలకి తీవ్ర నష్టం వాటిల్లింది.వరి పంట గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోత దశకు వచ్చిన వరిచేలు తడిచి ముద్దయ్యాయి. బుధవారం కురిసిన భారీ వర్షానికి పొలాల్లో కోసి ఉంచిన వరి పంటలు నీట మునిగాయి. చేతికి అందొచ్చిన వరి పంటలు కళ్ళముందే పాడవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని 8 వేల 2 వందల 79 ఎకరాలు వరి పంటను రైతులు వేశారు. తుఫాను కారణంగా మండలంలోని నీట మునిగి, వర్షానికి తడిసి, గాలికి నేలమట్టమైన వరి పంటలు సుమారు 600 ఎకరాలు ఉంటాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.వరి పంటతో పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి టమాట,వంగ,బెండ,బిర వంటి కూరగాయల పంటలకు తీవ్ర నష్టం జరిగింది. నీరు పొలాల్లో నిల్వ ఉండడంతో కూరగాయల పంటలు కుళ్ళి పోయాయి. ఏది ఏమైనా రైతాంగం పెట్టిన పెట్టుబడి రైతుబడిన శ్రమ అంతా తుఫాన్లో కొట్టుకుపోయినట్లు అయ్యింది.దీంతో రైతులు పూర్తిగా నష్టపోయారు. ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి ఎల్.వై కాంతమ్మ మాట్లాడుతూ మండలంలోని ఎటువంటి వ్యవసాయం నష్టపోయిన రైతులు మీకు దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి సమస్యలు తెలిపి, రైతు పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

## ఘనంగా అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం



**దేవరాపల్లి,డిసెంబర్ 6,మేజర్‌న్యూస్ :** భారతరత్న, భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం మండలంలోని పలుచోట్ల నిర్వహించారు. స్థానిక అంబేద్కర్ యూత్ సంఘం ఆధ్వర్యంలో బుధవారం ఎస్సీ కాలనీలో, నాలుగు రోడ్లు కుడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ కమిటీ సభ్యులు కాటపల్లి అప్పారావు మాట్లాడుతూ అంబేద్కర్ దేశ స్వభావ స్వరూపాల రూపకల్పనకు ఎనలేని కృషి చేశారన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ మాలి బాబు, అంబేద్కర్ యూత్ సంఘం గౌరవ అధ్యక్షులు కంచిమాల అప్పారావు,అధ్యక్ష, కార్యదర్శులు కాటపల్లి నాగభూషణం, ఉల్లి దేముళ్ళు,కోశాధికారి కాటపల్లి అప్పారావు, పోటేల అచ్చిబాబు, సబ్బవరపు శివ శంకర్,కాటపల్లి సన్యాసిరావు, రంధి సన్ని తదితరులు పాల్గొన్నారు.తెనుగుపూడిలో... డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బాలుర గురుకుల పాఠశాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం జరిగింది. పాఠశాల ఆవరణలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పాఠశాల ప్రిన్సిపాల్ కేవీఎల్ఎన్ నరసింహారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తరుణేశ్వరరావు,ప్రదీప్, సురేష్, శ్రీనివాస్, సత్యనారాయణ, విద్యార్థుల తల్లిదండ్రులు కమిటీ చైర్మన్ ఉల్లి శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంబేత్కర్ అందరివాడు



**పాయకరావుపేట,డిసెంబర్ 6, మేజర్‌న్యూస్ :** అంబేత్కర్ అందరివాడని బీమ్ సేన ఉమ్మడి జిల్లా ల ప్రధాన కార్యదర్శి నెలపర్తి అర్జున్ అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ 67వ వర్ధంతి వేడుకలు బుధవారం అర్జున్ ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. స్థానిక మెయిన్ రోడ్ ప్రక్కన ఉన్న అంబేద్కర్ విగ్రహం నకు పూల మాలలు వేసి వందన సమర్పణ చేసారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమంలో నెల పర్తి అర్జున్ మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగం లో అందరికి సమానం గా హక్కులు స్వేచ్ఛ కల్పించారని తెలిపారు. అంబేద్కర్ రాజ్యాంగం రచించడం వల్లే అంటరానితనం నిర్మూలన జరిగిందన్నారు. అయితే కులవ్యవస్థ పూర్తి స్థాయిలో రూపుమాపాలంటే ఇందుకు పాలకులు పట్టించు కోవాలన్నారు. ఈకార్యక్రమంలో పాయకరావుపేట మండలపార్టీ అధ్యక్షులు గారాచంటి. జిల్లా ప్రధాన కార్యదర్శి తాటిపాక లోవరాజు. దళిత నాయకులు ఏనుగుపల్లి అప్పారావు. అరుగుల కొండబాబు. గంటా సూరిబాబు. ఎం శ్రీను ఇతర నాయకులు తదితరులు పా ల్గున్నారు.

## 600 ఎకరాల్లో తడిసి ముద్దయిన వరి పంటలు

### - వరితో పాటు కూరగాయ పంటలకు తీవ్ర నష్టం



**దేవరాపల్లి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్ :** మిచాంగ్ తుఫాన్ ప్రభావంవల్ల రైతన్నలకి తీవ్ర నష్టం వాటిల్లింది.వరి పంట గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు కోత దశకు వచ్చిన వరిచేలు తడిచి ముద్దయ్యాయి. బుధవారం కురిసిన భారీ వర్షానికి పొలాల్లో కోసి ఉంచిన వరి పంటలు నీట మునిగాయి. చేతికి అందొచ్చిన వరి పంటలు కళ్ళముందే పాడవడంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. మండలంలోని 8 వేల 2 వందల 79 ఎకరాలు వరి పంటను రైతులు వేశారు. తుఫాను కారణంగా మండలంలోని నీట మునిగి, వర్షానికి తడిసి, గాలికి నేలమట్టమైన వరి పంటలు సుమారు 600 ఎకరాలు ఉంటాయని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు.వరి పంటతో పాటు ఎడతెరిపి లేకుండా కురిసిన వర్షానికి టమాట,వంగ,బెండ,బిర వంటి కూరగాయల పంటలకు తీవ్ర నష్టం జరిగింది. నీరు పొలాల్లో నిల్వ ఉండడంతో కూరగాయల పంటలు కుళ్ళి పోయాయి. ఏది ఏమైనా రైతాంగం పెట్టిన పెట్టుబడి రైతుబడిన శ్రమ అంతా తుఫాన్లో కొట్టుకుపోయినట్లు అయ్యింది.దీంతో రైతులు పూర్తిగా నష్టపోయారు. ప్రభుత్వం రైతులకు నష్ట పరిహారం ఇవ్వాలని రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి ఎల్.వై కాంతమ్మ మాట్లాడుతూ మండలంలోని ఎటువంటి వ్యవసాయం నష్టపోయిన రైతులు మీకు దగ్గరలో ఉన్న రైతు భరోసా కేంద్రాలకు వెళ్లి సమస్యలు తెలిపి, రైతు పేర్లు నమోదు చేసుకోవాలని ఆమె ఈ సందర్భంగా తెలిపారు.

## వరద నీటిలో ప్రభుత్వ కార్యాలయాలు



**దేవరాపల్లి, డిసెంబర్ 6. మేజర్‌న్యూస్ :** మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి,పోలీస్ స్టేషన్ ప్రాంగణమంతా నీట మునిగాయి.తుపాను ప్రభావంతో బుధవారం కురిసిన వర్షాలకు ప్రభుత్వ కార్యాలయాలు చుట్టు పూర్తిగా మోకాళ్ళ లోతులో నీరు చేరింది. దీంతో ఆయా కార్యాలయాల్లో విధులు నిర్వహించే సిబ్బంది నానా అవస్థలు పడ్డారు. ఓ ప్రక్క అన్నదాతలు అవస్థలు పడుతుంటే,వారి కష్టాలు చూడాల్సిన అధికారుల కార్యాలయాలు వర్షపు నీటితో నిండిపోయాయి.లోతట్టు ప్రాంతాలలో నీరు నిల్వ ఉండిపోయింది. వరద నీటితో మురుగు కాలువలు నిండిపోవడం వలన ప్రజలు నానా అవస్థలు పడ్డారు. దీంతో మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, పంచాయతీ కార్యదర్శి ఎస్. శ్రీనివాసరావు పారిశుధ్య కార్మికులతో మురుగు కాలువలను శుభ్రపరిచి, వరద నీరు పోయేలా చర్యలు చేపట్టారు.

## రాజ్యాధికారం సాధనే డాక్టర్. అంబేద్కర్ నిజమైన ఘనమైన నివాళులు



**పాయకరావుపేట,డిసెంబర్ 6, మేజర్‌న్యూస్ :** దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు. సుప్రీం కోర్ట్ న్యాయవాది వడ్లమూరి కృష్ణ స్వరూప్ పిలుపు ఇచ్చారు. డిసెంబర్ 6 న. అంబేద్కర్ గారి 67 వ వర్ధంతి సందర్బంగా పాయకరావుపేట లోని అంబేద్కర్ నగర్ లోని పరివర్తన నిలయం కార్యాలయం లో ఏర్పాటు చేసిన అంబేద్కర్ గారి చిత్ర పటానికి కృష్ణ స్వరూప్ జ్యోతి వెలిగించి పూలమాల తో ఘనంగా నివాళులు అర్పించారు. దేశా భివృద్ధి కోసం. నవీన సమతా భారతావని నిర్మాణం కోసం రాజ్యాంగం ను నిర్మించి మానవ హక్కుల హక్కులు కల్పించిన ఆ మహనీయుని ఆశయాలు దోపిడీ పాలకులు నాశనం చేస్తున్నారని. రాజ్యాంగం ను అమలు చేయకుండా రాజ్యాంగం ను ధ్వంసం చేస్తున్నారని ఆరోపించారు.రాజ్యాంగం ను రక్షించికోవాలని. దేశాన్ని కాపోడుకోవలసిన అవసరం ఉన్నదన్నారు. దళిత బహుజన జాతులు స్వతంత్ర పొలిటికల్ పవర్ సాధన ద్వారా నే విముక్తి వస్తుందన్నారు. ఇదేయే డాక్టర్. అంబేద్కర్ గారికి నిజమైన నివాళులు అని కోరారు.ఈ దేశంలో ప్రజలందరికి సోషల్ జస్టిస్ కోసం %ణ=%. అంబేద్కర్ గారు చేసిన త్యాగం పోరాట స్ఫూర్తి నేటి సమాజం ఆదర్శం గా తీసికోవాలన్నారు.అయన ఆశయాలు సాధనకు ముందుకు రావాలన్నారు. ఈ కార్యక్రమం లో పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు దాసరి అన్నపూర్ణ.పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు దువ్వాడ దావీదు. పార్టీ టౌన్ కన్వీనర్ చిరుకూరి రమణ. పార్టీ టౌన్ అధ్యక్షులు జెక్కల సూరిబాబు. కార్యదర్శి చిరుకూరి అర్జున రావు.పండా ద కొండబాబు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో భారీ కుండపోత వర్షం



**దుంబ్రిగుడ డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలో మిచౌంగ్ తుపాను ప్రభావంతో బుధవారం తెల్లవార్లు నుంచి మధ్యాహ్నం వరకు ఎడతెరిపి లేకుండా భారీ కుండ పోత వర్షం కురిసింది . ప్రతి వారం జరిగే కించమండవారపు సంతలో జనాలు లేక వారపు సంత బోసిపోయింది. దీని ప్రభావం కారణంగా పెంకుటిల్లులు నేలకొరగడంతో పలువురు గిరిజనులు నిరాశ్రాయులయ్యారు. కొర్ర గ్రామానికి చెందిన మోహనరావు పెంకుటిల్లు నేలకొరిగింది. అరుకు సంతబయలు, పోతంగి, తూటంగి గ్రామాల్లో గిరిజనుల ఇల్లులు నేలకొరిగాయి. ఎడతెరిపిలేని వర్షంతో ఇల్లులు దెబ్బతినడంతో గిరిజనులు లబోదిబోమంటున్నారు. తుపానుతో దెబ్బతిన్న ఇళ్లకు నష్టపరిహారంతోపాటు, ప్రభుత్వం నూతన గృహాల నిర్మాణాలను మంజూరు చేయాలని బాధిత గిరిజనులు కోరుతున్నారు మండలంలో కుండపోత వర్షంతో గిరిజనులు ఆందోళన చెందుతున్నారు.

## తుఫాన్ బాధిత రైతులకు ప్రభుత్వం 50వేలు నష్టపరిహారం అందించాలి





**దుంబ్రిగుడ డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం కారణంగా గత మూడు రోజులుగా ఏకతాటిగా అతి భారీగా కురుస్తున్న వర్షానికి గిరిజన రైతులు పండించిన పంటలు కొట్టుకుపోవడంతో తీవ్రంగా నష్టపోయారని, నష్టపోయిన తుఫాన్ బాధిత రైతులకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 50వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని ఆమ్ ఆద్మీ పార్టీ జిల్లా ఇన్చార్జి సుజాత సాల్మన్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రైతులు కష్టపడి విత్తనాలు, పురుగుల మందులు, ఎరువులకు అప్పులు చేసి ఎంతో పెట్టుబడి పెట్టి చివరకు పలాసయం వచ్చే సమయంలో తుపాను వల్ల రైతులకు తీవ్ర నష్టం కలిగిందని ఆమె చెప్పారు, ఆర్థిక, ఆహారపరంగా కొనుగోలేని దెబ్బతీసిందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే స్పందించి రైతులకు తగిన నష్టపరిహారం చెల్లించి ఆదుకోవాలని సుజాత సాల్మన్ డిమాండ్ చేశారు.

## అంబేద్కరుకు ఘన నివాళి.



**యస్ రాయవరం, డిశంబరు 6, మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ నిర్మాత డా!!బాబా సాహెబ్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే గొల్ల బాబూరావు ఘన నివాళలు అర్పించారు. బుధవారం ఉదయం కొరుప్రోలు గ్రామం దళితకాలనీలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి మహనీయుడు జన్మించిన దేశంలో పుట్టిన మనం ధన్యజీవులమన్నారు.ఆయన బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన ఆశయసాధనలో మనమంతా కృషి చేసి ఉన్నత స్థానానికి ఎదగాలని ఆకాంక్షిస్తున్నారు.ఈయన వెంట స్థానిక నాయకులు చేకూరి శ్రీరామచంద్రరాజు, పోలిశెట్టి పెదఈశ్వర్రావు,అద్దేపల్లి నూకునాయ్డు, కోరా జగదీష్ ,గ్రామ కార్యదర్శి రామలక్ష్మి,వీఆర్వో వి శ్రీధర్ గ్రామస్థులు పాల్గొన్నారు.

# లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండండి



## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి

**విశాఖపట్నం, డిసెంబర్6, మేజర్‌న్యూస్:** జ్ఞానాపురం ఎర్రిగెడ్డ లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె ఐదవ జోన్ జ్ఞానాపురం ఎర్రిగెడ్డ ప్రాంతాన్ని దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వాసుపల్లి గణేష్ కుమార్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ జ్ఞానాపురం ఎర్రిగెడ్డ లోని పూడికలు ఎప్పటికప్పుడు తొలగించినందువలన వర్షపు నీరు సాఫీగా వెళుతుందని తెలిపారు ప్రస్తుతం ఈ ప్రాంతంలో రెండు జెసిబి లు పనిచేస్తున్నాయని 6 వాహనాలతో 22 ట్రిప్పులు వ్యర్థాలను కాపులప్పాడ తరలించడం వలన ముంపు లేకుండా సాఫీగా ఎర్రిగెడ్డ నుండి వర్షపనీరు ప్రవహిస్తుందని మేయర్ తెలిపారు. తుఫాన్ వలన ప్రజలకు ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులను అప్రమత్తం చేస్తామని అలాగే ముంపు ప్రాంతాల ప్రజలకు అవసరమైతే పునరావాస కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని మేయర్ తెలిపారు. ఏదైనా విపత్తు సంభవిస్తే వెంటనే అధికారులకు తెలియజేయాలని స్థానిక ప్రజలకు తెలియజేశారు.



# అంబేడ్కర్ ఆశయాల్ని కొనసాగిద్దాం



**విశాఖపట్నం, డిసెంబర్6, మేజర్‌న్యూస్:**-రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాల్ని కొనసాగిద్దామని జనసేన పార్టీ వీర మహిళలు కోరారు. స్ఫూర్తి ప్రదాత అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా బుధవారం ఇక్కడి దాబాగార్డెన్స్‌లోని అంబేద్కర్ విగ్రహానికి వీర మహిళలు ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశదేశాల్లో అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై చర్చించుకుంటున్నారని, ఆయన భారత్‌కు అందించిన సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో జనసేన పార్టీ రీజినల్ కో%--%ఆర్డినేటర్ నాగలక్ష్మి, కొల్లూరు రూప, వెంకట కరుణ, మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వర్షపు నీరు నిలవ లేకుండా చర్యలు చేపట్టండి



**విశాఖపట్నం, డిసెంబర్6, మేజర్‌న్యూస్:** తుఫాన్ వలన నగరంలో విస్తృతంగా వర్షాలు పడుతున్నందున వర్షపు నీరు నిల్వ లేకుండా చర్యలు చేపట్టాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె 8 వ జోన్ 95 వ వార్డు పరిధిలోని సాయి సౌదా నగర్, గొల్లవిల్లిపాలెం తదితర ప్రాంతాలలో వార్డ్ కార్పొరేటర్ ముమ్మన దేముడు తో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ 95 వ వార్డులో కాలువలు, రోడ్లు సరిగా లేనందున ఇక్కడ ప్రజలు చాలా ఇబ్బందులకు గురవుతున్నారని, ఇప్పటికే రోడ్లు, కాలువలు నిర్మాణానికి టెండర్లు పిలిచామని, సంబంధిత కాంట్రాక్టర్లు ఆయా పనులు మొదలుపెట్టి వెంటనే పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పలుచోట్ల రోడ్లు, కాలువలు నిర్మించేందుకు అంచనాలు తయారు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అలాగే వర్షము వలన వర్షపు నీరు చేరే ప్రమాదం ఉన్నందున అధికారులు వెంటనే వర్షపు నీరు నిల్వ లేకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జోన్ల కమిషనర్ మల్లయ్య నాయుడు, ఇంజనీరింగ్ అధికారులు, శానిటరీ ఇన్స్పెక్టర్లు, వైఎస్ఆర్ సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ వర్ధంతి వేడుకలు

**గాజువాక, డిసెంబర్6, మేజర్‌న్యూస్:**బడుగు బలహీన వర్గాలకు ఆశాజ్యోతి అంబేద్కర్ అని అంబేద్కర్ సేవలను మరువలేనని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు.బీసీ రోడ్డు టిఎన్ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి మార్టుపూడి పరదేశి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి విచ్చేసి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసిన ఘన నివాళు లర్పించారు. అనంతరం ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దళిత బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతినీ అంబేద్కర్ ఒక మాములు గ్రామంలో జన్మించి అంచలంచలుగా విద్యను అభ్యసించి ఈ దేశానికే గర్వంగా చెప్పుకునే విధంగా భారత రాజ్యాంగాన్ని రచించారన్నారు. ఈ కార్యక్రమంల ,గాజువాక వైసీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి, 74 వ వార్డు కార్పొరేటర్ తిప్పల వంశి రెడ్డి, 71 వ వార్డు కార్పొరేటర్ రాజన రామారావు , డీసీఎంఎస్ మాజీ చైర్పర్సన్ పల్లా చిన్న తల్లి, గంట్యాడ గురుమూర్తి, గొందేశి శ్రీనివాస్ రెడ్డి (బుజ్జి ),డైరెక్టర్ అండిబోయిన లక్ష్మి, సంపంగి ఈశ్వరరావు,



ములకలపల్లి వెంకటేష్, తోకడ అప్పారావు మంత్రి మంజుల, కాకినాడ పెంటారావు, గొందేశి వెంకటరమణారెడ్డి, పామరాంశాస్త్రి, వెంపాడ అప్పారావు, చిత్రాడ వెంకటరమణ, బొడ్డ గోవింద్, టేకటి శ్రీను, పెద్దాడ వెంకటరమణ, పల్లా పెంటారావు, అండి బోయిన అప్పారావు, బోరా శశిమోహన్, పిట్టారెడ్డి, గొందేశ ప్రభాకర్ రెడ్డి,గొందేశి రాము,గొందేశి అప్పల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన నగర మేయర్



**విశాఖపట్నం, డిసెంబర్6, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ వలన నగర ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి అధికారులను ఆదేశించారు. బుధవారం ఆమె మూడవ జోన్ పరిధిలోని 21వ వార్డు చిన్న వాల్తేర్ లో పర్యటించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ వలన నగరంలో ప్రధాన కాలువలలో వ్యర్థాలు పేరుకు పోకుండా ఎప్పటికప్పుడు వాటిని తొలగించాలని అధికారులను ఆదేశించారు. కాలువల్లో వ్యర్థాలు వలన వర్షపు నీరు ఇండ్లలోకి వచ్చే ప్రమాదం ఉందని అందుకు పారిశుద్ధ కార్మికులచే ప్రతి కాలువ తోపాటు ప్రధాన గెడ్డలను, కాలువలను శుభ్రపరచాలని ఆదేశించారు. చిన్న వాల్తేర్ కోటక్ స్కూల్ వెళ్లే మార్గంలో వ్యర్థాలు అధికంగా ఉండడం గమనించి శానిటరీ ఇన్స్పెక్టర్, శానిటరీ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేస్తూ, వాటిని వెంటనే తొలగించాలని ఆదేశిస్తూ ఇకపై వ్యర్థాలు కనిపిస్తే సహించేది లేదని హెచ్చరించారు. అలాగే ప్రజలకు అసౌకర్యం కలగకుండా సహాయక చర్యలు ఎప్పటికప్పుడు చేపట్టాలని అధికారులను ఆదేశించార

# డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ ఆదర్శనీయులు: నరసింగరావు



**గాజువాక, డిసెంబర్6, మేజర్‌న్యూస్:**గాజువాక పాతకర్నవాని పాలెం బాజపా కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ 67వ వర్ధంతి సందర్భంగా నియోజకవర్గ కన్వీనర్ కరణంరెడ్డి నరసింగరావు ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘణ నివాళులర్పించారు. ఈ సందర్భంగ నరసింగరావు మాట్లాడుతూ భారత తొలి న్యాయశాఖ మంత్రి ,బహుముఖ ప్రజ్ఞాశాలి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అడుగు జాడల్లో ప్రదాని మోదీ నడుస్తూ బడుగు బలహీణ వర్గాల అభ్యున్నతికి విశేష కృషి చేస్తున్నారన్నారు. ప్రతి భారతీయుడికి ఓటు హక్కు , మహిళలకు సమానత్వ హక్కు కల్పించిన గొప్ప మేధావి డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అని ఆయన ఆశయాలకు అనుగుణంగా అందరూ పనిచేయాలని కోరారు. కార్యక్రమంలో మహిళామోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు వి.రోహిణి,ఉత్తరాంధ్రా ఇంచార్జి కట్టా.పద్మ,సీనియర్ నాయకులు బాటా శ్రీను,జిల్లా కార్యదర్శి బొండా.యల్లాజీరావు,మండల అధ్యక్షులు గూటూరు.శంకరరావు,కోసూరు.తాతారావు,వార్డు అధ్యక్షులు ప్లీడర్ ఈశ్వరరావు ,వెంకట్రావు,రంజిత్ ,రామస్వామి ,రామునాయుడు,శిరీష తదితరులు పాల్గొన్నారు.

## తానం లో గెడ్డ ఆక్రమణతో

## చెరువును తలపిస్తున్న పంట పొలాలు



**పరవాడ, డిసెంబర్ 6,మేజర్ న్యూస్ :**మంత్రి రాజు చెరువు కు నీరు వచ్చే గెడ్డ ఆక్రమణ జరగడం తో భారీ వర్షాలు కు సమీపం లో వున్న పంట పొలాలు ముంపుకు గురయ్యాయని తానం సర్పంచ్ కన్నూరు వెంకటరమణ దేవి అన్నారు. బుధవారం తానం లో నేత మునిగిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సంధ్భంగా స్థానిక విలఖర్లతో మాట్లాడుతూ తమ గ్రామం లో వున్న చెరువు కు నీరు చేరే గెడ్డ ఆక్రమణ కు గురికావడం తోనే ఇ నష్టం వాటిల్లిందని అన్నారు. ఇ కనై న గెడ్డ ఆక్రమణ పై సంభందిత అధికారులూ గెడ్డ వాగులు ఆక్రమణ లపై సర్వే జరిపి తగిన చర్యలు చేపట్టాలని తాము ప్రజల తరుపున కోరుతున్నామని అన్నారు.

# తుఫాను ప్రభావంతో మండలంలో తీవ్ర నష్టం వాటిల్లింది.

### వరద నీరు ఉప్పొంగడంతో పోలీసుల పర్యవేక్షణలో వడ్డాది బ్రిడ్జి

బుచ్చయ్యపేట, డిసెంబర్ 6, మేజర్ న్యూస్: మండలంలో తుఫాన్ ప్రభావంతో పెద్దేరు రిజర్వాయర్ గేట్లు ఎత్తివేయడంతో మంగళవారం రాత్రి నుంచి వరద ప్రవాహం భారీగా ప్రవహిస్తుంది. బుధవారం ఉదయానికి బ్రిడ్జి పై నుంచి ప్రవహించడంతో రాకపోకలకు అంతరాయం కలిగింది. విషయం తెలుసుకున్న అధికారులు మరియు పోలీస్ సిబ్బంది అప్రమత్తమయ్యారు. ఎక్కడికక్కడ హెచ్చరిక బోర్డు లు ఏర్పాటు చేశారు. అలాగే డిఎస్పి అక్కడకు చేరుకొని దగ్గరుండి పర్యవేక్షణ చేశారు. బ్రిడ్జి పై నుంచి వెళ్లే వాహనాలు కు దారి మళ్లింపు చేశారు. ప్రస్తుతం బుచ్చయ్యపేట సిఐ కుమారస్వామి మరియు వారి సిబ్బంది పర్యవేక్షణలో అప్రమత్తంగా ఉన్నారు. అలాగే ఆర్.శివరాంపురం మరియు ఆర్ భీమవరం గ్రామాల మధ్య రాకపోకలుకు అంతరాయం, తుమ్మల గడ్డ వరద నీరు పెరగడంతో రహదారిపై అంతరాయం కలిగింది. అక్కడ స్థానిక గ్రామస్తులు ఈ రహదారిపై బ్రిడ్జి నిర్మాణం చేయాలని చాలా సార్లు అధికారులకు తెలుపమని అని తెలిపారు. ఆయన ఎవరు పట్టించుకోలేదని అన్నారు. అలాగే పలు గ్రామాలలో భారీ పంట నష్టం కలిగింది. వరద నీటిలో మునిగిన వరి పంట పొలాలు, మరికొన్ని వరి పొలాలు గాలికి నేలకు ఒరిగిపోయాయి. ముఖ్యంగా వడ్డాది కస్పా పొలాల్లో సుమారు 7 గ్రామాల రైతులు ప్రతి ఏడాది వరి పంట నాటుతారు. ఈ ప్రాంతం లోతట్టు ప్రాంతం కావడంతో నీరు ఎక్కువ చేరడంతో వరి పంట కు నష్టం కలిగింది. వడ్డాది, చిన్నప్పనపాలెం, దిబ్బిడి, పోలేపల్లి, బుచ్చయ్యపేట గ్రామాల రైతులకు ఈ కస్పా పొలాలలో ఎక్కువ వారి సాగు చేస్తుంటారు. తుఫాను ప్రభావంతో భారీగా నష్టం కలిగింది. అలాగే అయితంపూడి, కేపీ అగ్రహారం, కొండపాలెం, పెదమదిన, రాజాం, తురకలపూడి, చింతపాక, గుణెంపూడి, ఆర్.భీమవరం, ఆర్.శివరాంపురం, అప్పంపాలెం, గ్రామాలలో వరి పంట, చెరుకు తీవ్రంగా నష్టపోయింది. అలాగే మరికొన్ని గ్రామాలలో వరదనీరుకి రోడ్లన్నీ జలమయమయ్యాయి. అలాగే మండలంలో ఉన్న రెవెన్యూ అధికారులు, పంచాయతీ కార్యదర్శులు ప్రతి గ్రామంలో పర్యటించి తుఫాన్ ప్రవాహానికి కలిగిన నష్టాన్ని అంచనా వేశారు.

## గాజువాకలోని పలు గెడ్డలను పరిశీలించిన నగర మేయర్ గొలగాని

## ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి.



**విశాఖపట్నం, డిసెంబర్6, మేజర్‌న్యూస్:** మిచౌంగ్ తుఫాన్ వలన నగరంలో విస్తృతంగా పడుతున్న వర్షాల వలన గాజువాక ప్రాంతంలోని పలు గెడ్డలను పొంగకుండా చర్యలు చేపట్టామని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. బుధవారం ఆమె గాజువాక జోన్ పరిధిలోని 75 వ వార్డు పెంటమాంబ ఉటగడ్డను, 76వ వార్డు ప్రధాన కాలువను, నడిపూరి గాజువాక శాసనసభ్యులు తిప్పల నాగిరెడ్డి తో కలిసి పరిశీలించారు ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ తుఫాను వలన వర్షాలు విస్తృతంగా పడుతున్నందున వార్డులోని ప్రధాన గెడ్డలుపొంగకుండా పటిష్ట చర్యలు చేపట్టామని, ప్రతి గెడ్డలోని వ్యర్థాలను, అడ్డంకులను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షించి వాటిని తొలగింపు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. 75 వ వార్డు పెంటమాంబ ఉటగడ్డను యొక్క ఎత్తు పెంచాలని, 76వ వార్డు లోని గంగవరం పోర్టు వద్ద ప్రధాన కాలువ రోడ్డు కంటే ఎత్తు తక్కువగా ఉన్నందున బాక్స్ టైపు కాలువ నిర్మించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం గంగవరం ఫ్లైఓవర్ నడిపూర్ గెడ్డను పరిశీలించి గెడ్డలు శుభ్రంగా ఉంచాలని వర్షపు ముంపు లేకుండా జాగ్రత్తలు వహించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గాజువాక జోనల్ కమిషనర్ పి.సింహాచలం, కార్య నిర్వహణ ఇంజనీర్ ప్రసాద్ బాబు, గంగవరం పిఆర్ఓ వెంకట్ ,స్టీల్ ప్లాంట్ అధికారులు తదితరులు పాల్గొన్నారు

# తుఫాన్ ప్రభావిత ప్రాంతాలలో పర్యటించిన జివిఎంసి కమిషనర్



**విశాఖపట్నం, డిసెంబర్6, మేజర్‌న్యూస్:** బంగాళాఖాతంలో ఏర్పడిన మిచౌంగ్ తుఫాన్ కారణంగా నగరంలో గల కాలువలు, గెడ్డలు పొంగిపొర్ల కుండా ప్రతిష్టమైన చర్యలు చేపట్టాలని, జివిఎంసి కమిషనర్ సిఎం సాయి కాంత్ వర్మ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన 4 వ జోన్ పరిధిలోని సిహర్స్ జంక్షన్ నుండి పోర్ట్ ఏరియా మీదుగా రోస్ హిల్స్ చర్చి దిగువ భాగం వరకు ఉన్న ఎస్.ఎల్ కెనాల్ నందు,కాన్వెంట్ జంక్షన్ ప్రధాన కాలువ నందు వర్షం కారణంగా ఏర్పడిన వ్యర్థాలను, విరిగి పడిన చెట్ల కొమ్మలను జెసిబి యంత్రాల ద్వారా సిబ్బంది తొలగిస్తున్న పనులను పరిశీలించారు. రోస్ హిల్స్ చర్చ్ దిగువున పోర్టు ప్రాంతం నందు జరుగుచున్న కాలువ, రోడ్డు పనులను పరిశీలించారు . ఆ పరిసరాల్లో కోటవీధి నివాసిత ప్రాంతంలో ఉన్న రోడ్లపై వ్యర్థాలను గమనించిన కమిషనర్ అచ్చట వెంటనే డంపర్ బిన్ ను ఏర్పాటు చేయాలని ఎ.ఎం.ఓ.హెచ్ రాజేష్ ను ఆదేశించారు. పోర్టు నుండి వస్తున్న దుమ్ము, ధూళి వలన, పలుచోట్ల మురుగునీరు చేరడం వలన దోమలు చేరి వ్యాధులకు గురవుతున్నామని ఆ ప్రాంత నివాసితులు కమిషనర్ కు తెలుపగా కమిషనర్ స్పందిస్తూ, ఆయా ప్రాంతాలను పరిశుభ్రపరచాలని, గంబూషియా చేపలను విడుదలచేసే ఏర్పాట్లు చేయాలని జోనల్ కమిషనర్ శివప్రసాద్ ను ఆదేశించారు. దోమలు నియంత్రణకై ఫాగింగ్, మంచినీటి సరఫరా నిత్యం జరుగుతున్నదీ, లేనిదీ నివాసితులను కమిషనర్ అడిగి తెలుసుకున్నారు.అనంతరం జ్ఞానాపురం, కంచరపాలెం, ఎన్ఏడి, తదితర ప్రాంతాలలో పర్యటించి ఆయా ప్రాంతాలలో పలుచోట్ల వ్యర్థాలు, వర్షపు నీరు నిల్వలను పరిశీలించి వ్యర్థాలను వెంటనే తొలగించాలని, తుఫాను వలన కాలువల్లో ఏర్పడుతున్న అడ్డంకులను వెంటనే తొలగించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా, రవాణా సౌకర్యానికి ఆటంకాలు లేకుండా అవసరమయ్యే చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు.. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్లు శివప్రసాద్, ఆర్.జి.వి కృష్ణ, ఏసీపీ వినయప్రసాద్, కార్యనిర్వ ఇంజనీర్ సంతోషి, ఏ.ఎం.ఓ.హెచ్ రాజేష్, శానిటరీ సూపర్వైజర్ కిషోర్ తదితరులు పాల్గొన్నారు .

# భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ సేవలు చిరస్మరణీయం

## నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



**విశాఖపట్నం, డిసెంబర్6, మేజర్‌న్యూస్:** భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సేవలు చిరస్మరణీయమని నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి పేర్కొన్నారు. బుధవారం ఆమె డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా ఆరిలోవ పార్వతీ నగర్ లోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నగర మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత భారతరత్న బి.ఆర్.అంబేద్కర్ దేశానికి ఎంతో సేవ చేశారని, స్వాతంత్ర సమరయోధుడు, న్యాయవాది, రాజకీయవేత, సంఘసంస్కర్త, భారతదేశ రాజ్యాంగాన్ని రచించారని తెలిపారు. అలాగే స్వతంత్ర భారతదేశ తొలి న్యాయశాఖ మంత్రిగా పనిచేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆరిలోవ పార్వతి నగర్ అంబేద్కర్ సేవా సంఘ సభ్యులు వైఎస్ఆర్సిపి నాయకులు, పలువురు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పరిరక్షణ మన తక్షణ కర్తవ్యం



**విశాఖపట్నం, డిసెంబర్6, మేజర్‌న్యూస్:** రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన ఆవశ్యకత ఎంతో వుందని, బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్పులు చేర్పులు చేస్తూ తిరిగి రాసే ప్రయత్నం చేస్తుందని దళిత నేతలు వ్యాఖ్యానించారు.అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా రాజ్యాంగ రక్షణ-దళితులు కర్తవ్యంఅని అంశంపై జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జేవి ప్రభాకర్ మాట్లాడుతూ రాజ్యాంగ పరిరక్షణ కు ఐకమత్యంగా పోరాడాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. పబ్లిక్ సెక్టార్లను ప్రైవేటుపరం చేయడం వల్ల దళిత వర్గాలకు తీవ్ర అన్యాయం జరుగుందన్నారు. ప్రైవేటు రంగంలో కూడా రిజర్వేషన్ కల్పించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పథకం లాగ, పట్టణ ఉపాధి హామీ పథకం ప్రవేశపెట్టి దళితులను ఆదుకోవాలని అన్నారువిశాఖ స్టీల్ ప్లాంట్ తో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయాలని ప్రభుత్వం చూస్తుందన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న దళితులకు 3ఎకరాలు భూమి ఇవ్వాలని డిమాండ్ చేశారు.గ్రామీణ ఉపాధి హామీ పథకంలో కులాల వారిగా విడదీసి పని కేటాయిస్తున్నారని ఆరోపించారు .2లక్షల రోజుల నుంచి 60 వేలకు తగ్గించారన్నారు.ఏడు సంవత్సార లోపు శిక్ష పడేవారికి స్టేషన్ బెయిల్ అనేది 498ఏ కేసు కోసం ఇచ్చిన సుప్రీంకోర్టుకు తీర్పు ను దీనికి ఎస్సీ ఎస్టీ కేసు లకు వర్తించే విధంగా చేస్తున్నారు.ఏఎమ్ సి అధ్యక్షుడు బొడ్డ కళ్యాణ రావు మాట్లాడుతూదళితులు రాజ్యాంగ పరిరక్షణ కు ఐకమత్యంగా పోరాడాల్సిన అవసరం వుందన్నారు.ఎస్సీ ఎస్టీ అత్యాచారాల చట్టం ను నీరుకార్చేస్తున్నారు.స్టేషన్ బెయిల్ ఇవ్వండం దారుణం అన్నారు.కార్యక్రమంలో భీమ్ సేన్ అధ్యక్షుడు రవి సిద్దార్థ్, గీతం బాబు ఈ గురుమూర్తి సాధువు రావు , అలమండ ప్రసాద్, సరస్వతి తదితరులు పాల్గొన్నారు

## పరవాడలో తూఫాన్ నష్టం పై అధికారుల పరిశీలన



పరవాడ, డిసెంబర్ 6,మేజర్ న్యూస్ గ్రామంలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న పైడిమాంబ ఆలయం వద్ద ఉన్న ప్రహరీ గోడను, పెద్ద చెరువు ను, ఊర చెరువును వద్ద పొలాలను పరిశీలించి పంట నష్టాన్ని, గ్రామంలో ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని పరవాడ మండల స్పెషల్ ఆఫీసర్ డైజి సంబంధిత అధికారులు ,వ్యవసాయ సిబ్బంది కి, రెవెన్యూ సిబ్బంది కి ఆదేశాలు జారీ చేశారు. బుధవారం స్థానిక అధికారులు, ప్రజా ప్రతినిధులు తో కలసి తుఫాన్ నష్టన్ని పరిశీలించారు.పరవాడ గ్రామంలో సుమారు 30 ఎకరాలు నష్టం వాటిల్లిందని తెలిపారు, ఇలాంటి సమయంలో ప్రజలు అందరు అప్రమత్తంగా ఉండాలని జరిగిన నష్టానికి ప్రభుత్వం నుండి అన్ని రకాలుగా అండగా ఉంటామని అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వైసిపి సిపిసి సభ్యులు పైల శ్రీనివాసరావు , పరవాడ ఎంపీడీఓ హేమ సుందరరావు, తహసీల్దార్ కనకరావు, సీఐ ఈశ్వరరావు,పరవాడ ఉప సర్పంచ్ బండారు రామారావు, పెద్ద చెరువు రైతు సంఘం అధ్యక్షులు రెడ్డి శ్రీనివాసరావు, అగ్రికల్చర్ ఏ ఓ చంద్రవతి , ఏ ఈ గండి రామారావు, పంచాయతీ కార్యదర్శి అచ్చుత రావు, వై.సి.పి నాయకులు బొద్దపు చిన్నారావు, వర్రీ హరి తదితరులు పాల్గొన్నారు.

# ఓటుహక్కు పొందేందుకు మూడు రోజులే గడువు

## - జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి



**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** ఓటర్లుగా చేరేందుకు మరో మూడు రోజులు మాత్రమే గడువు ఉందని, ఈ అవకాశాన్ని ప్రతీఒక్కరూ వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి కోరారు. రాజకీయ పార్టీలు దీనికి సహకరించి, అర్హత ఉన్న ప్రతిఒక్కరినీ ఓటరుగా చేర్చేందుకు కృషి చేయాలని సూచించారు. వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో బుధవారం కలెక్టరేట్‌లో సమావేశాన్ని నిర్వహించారు. ప్రస్తుతం జరుగుతున్న ప్రత్యేక ఓటర్ల జాబితా సవరణ ప్రక్రియపై సమీక్షించారు. వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రస్తుత ఓటర్ల జాబితా సవరణలో, ఓటు హక్కు కోసం ఈ నెల 9వ తేదీ వరకు దరఖాస్తు చేసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. శని, ఆదివారాల్లో నిర్వహించిన ప్రత్యేక ఓటర్ల నమోదు కార్యక్రమంలో సుమారు 17000 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు. దరఖాస్తు చేసిన వారిలో 18, 19 సంవత్సరాలు దాటిన వారి సంఖ్య గణనీయంగా పెరిగిందని చెప్పారు. కొంతమంది ఆన్‌లైన్లో కూడా ఓటు కోసం దరఖాస్తు చేసుకున్నారని, సుమారు 5,600 ఆన్‌లైన్ దరఖాస్తులను ఇంకా పరిశీలించాల్సి ఉందని తెలిపారు. అనామలీస్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామని, జంక్ డోర్ నెంబర్లు, ఒకే ఇంట్లో పదికి పైగా ఓటర్లు ఉన్నవాటిని ప్రత్యేకంగా పరిశీలిస్తున్నామని చెప్పారు. అలాగే ఫొటోల్లో తప్పులు, పేర్లలో తప్పులను కూడా సవరిస్తున్నామని తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ అనంతరం, ఓటుహక్కు వినియోగంపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తామని తెలిపారు. ఓటరు నిష్పత్తిలో తేడాలు, ఒకే చోట అధికంగా చేర్పులు, తొలగింపులు ఉన్నచోట, నియోజకవర్గ ప్రత్యేకాధికారులతో తనిఖీలను నిర్వహిస్తామని కలెక్టర్ వెల్లడించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ మయూర్ అశోక్, డిఆర్‌ఓ ఎస్‌డి అనిత, ఇఆర్‌ఓలు ఎంవి. సూర్యకళ, వెంకటేశ్వర్రావు, సుదర్శన దొర, నూకరాజు, ఎన్నికల విభాగం సూపరింటిండెంట్ శ్రీకాంత్, సిబ్బందితోపాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, కుటుంబరావు, రమేష్ కుమార్, సోములు తదితరులు పాల్గొన్నారు.

# పద్మనాభం మండలంలో నీట మునిగిన వరిపంట



పద్మనాభం,డిసెంబర్ 6,మేజర్ న్యూస్ : బంగాళాఖాతంలో ఏర్పడిన మిచాంగ్ తుఫాను వల్ల ఎడతెరిపి లేకుండా గత మూడు రోజుల నుండి కురుస్తున్న వర్షాలు వల్ల పద్మనాభం మండలంలో పలు గ్రామాలలో వరి పంట నీటమునిగింది. దీంతో రైతులు లబోదిబోమంటున్నారు. కొయ్యనది, కోసిన వరిపంట నీటమునిగింది. దీంతో రైతులు పంటవైపు చూడడమే తప్ప ఏమి చేయలేని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు. పంటపొలాలలో చేరిన ముడుకుడు నీటిలో వరిదిబ్బలు మునిగిపోవడమే కాకుండా కొయ్యని పంట నేలకొరిగి నీటమునిగింది. అయితే మడులలో చేరిన వర్షపునీరు చెరువులను తలపిస్తున్నాయి.ఈనీఇటిని బయటకు తీయడానికి రైతులు నానా అవస్థలు పడుతున్నారు. సుమారు ఎనబై శాతం వరిపంటకు నష్టం వాటిల్లిందని రైతులు ఆంధోళన చెందుతున్నారు. ఇటు తిండిగింజలు, అటు పశువులకు గడ్డి పూర్తిగా నష్టం వాటిల్లిందని రైతులు తెలిపారు. అయితే వరిపంటకు ఇంత నష్టం వాటిల్లినా మండల అధికారులు మాత్రం గ్రామాలలో కానరావడం లేదని వారు చెప్పారు. రైతలకు భరోసా ఇచ్చే పాలకులుగాని అధికారులు గాని కరవయ్యారని రైతులు తీవ్రంగా మండిపడుతున్నారు.

# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

## - తెలుగుదేశం పార్టీ మండల ప్రధాన కార్యదర్శి గంటా పొలినాయుడు



**విజయనగరం రూరల్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** విజయనగరం మండలం దుప్పాడ, చిల్లపేట గ్రామాలలో తుఫాన్ కారణంగా దెబ్బతిన్న వరి పంటను, తడిసిన ధాన్యంను విజయనగరం మండల పార్టీ ప్రధాన కార్యదర్శి గంటా పోలినాయుడు, చిల్లపేట సర్పంచ్ కోదండరాం, నడుపూరు రాంబాబు బుధవారంపరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో మాట్లాడి వారి ఇబ్బందులను అడిగి తెలుసుకుని, ప్రభుత్వం వెంటనే నష్టపోయిన రైతులను ఆదుకోవాలని నాయకులు డిమాండ్ చేసారు.

# సంస్కరణలకు ఆద్యుడు అంబేద్కర్

## - జనసేన నేత గురాన అయ్యులు



**విజయనగరం టౌన్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ సంస్కరణలకు ఆద్యుడని జనసేన నేత గురాన అయ్యులు కొనియాడారు. అంబేద్కర్ వర్ధంతిని పురస్కరించుకుని బుధవారం తన కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అయ్యలు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. వారి ఆశయాలను సాధించడమే ఆయనకు మనం ఇచ్చే నిజమైన నివాళిగా పేర్కొన్నారు. డా.బీఆర్ అంబేద్కర్ చేసిన కృషి వల్లే దేశానికి గొప్ప రాజ్యాంగం సమకూరిందన్నారు. అంబేద్కర్ బడుగు, బలహీనవర్గాలు, దళితుల సంక్షేమం కోసం పోరాడిన యోధుడని పేర్కొన్నారు. ఆయనలోని నాయకత్వ లక్షణాలను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసైనికులు ఏంటి రాజేష్, మేడేపల్లి పవన్ కుమార్, పృథ్వీ భార్గవ్, గవర శంకర్రావు, కంది సురేష్ కుమార్, కంకిపాటి రాజు, గొల్లపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా కోర్టు ఆవరణలో అంబేద్కర్‌కి సంస్మరణ నివాళులు



**విజయనగరం లీగల్, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** జిల్లా కోర్టు ఆవరణ లో అంబేద్కర్ కి న్యాయ మూర్తులు, న్యాయ వాదులు నివాళులు అర్పించారు. న్యాయ వాదుల సంఘ అధ్యక్షులు సి హెచ్ దామోదర రావు, ఆధ్వర్యంలో అంబేద్కర్ సంస్మరణ సభ బుధ వారం సంఘం హాలులో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా జడ్జి బి సాయి కళ్యాణ చక్రవర్తి,ఇతర న్యాయ మూర్తులు , న్యాయ వాదులు అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు జిల్లా జడ్జి సాయి కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ దేశ స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత దేశ సౌభాత్రుత్వా న్ని ,ప్రజల హక్కులు,భద్రత కోసం రాజ్యాంగాన్ని ఏర్పాటు లో ముఖ్య భూమిక అధ్యక్ష పర్యవేక్షణలో భారత రాజ్యాంగం తయారు చేసిన సంగతిని గుర్తు చేశారు. అదే విధంగా నిమ్న, బడుగు బలహీనవర్గాలకు స్వావలంబన కు తను చేసిన కృషి మరువలేనిదన్నారు అంబేద్కర్ చేసిన సేవలను మరో సారి గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో న్యాయ మూర్తులు జి రజనీ, షేక్ సికిందర్ భాషా , యం మీనాదేవి, కె నాగమణి, బి హెచ్ వి లక్ష్మి కుమారి, సంఘ కార్య వర్గ సభ్యులు వి జి సంతోష్, ఏ యన్ వి అంజని కుమార్ న్యాయ వాదులు కె వి యన్ తమ్మన్నా శెట్టి, ఐ.సురేష్,బి సత్య నారాయణ,జే యస్ యన్ మూర్తి, సిహెచ్ ప్రసన్న కుమార్ జి అర్ యస్ కే శర్మ, పోట్నూరు రవి, పి కుమార స్వామి లతో పాటు పలువురు న్యాయ వాదులు,సిబ్బంది పాల్గొన్నారు.

# పిపిఎస్ మోటర్స్‌తో భాగస్వామ్యం ద్వారా

## మైనింగ్ రంగంలో విస్తరించిన స్కానియా ఇండియా

**విశాఖపట్నం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** స్కానియా కమర్షియల్ వెహికల్స్ ప్రైవేట్ లిమిటెడ్ నేడు పిపిఎస్ మోటర్స్‌తో తన ప్రత్యేక భాగస్వామ్యాన్ని ప్రకటించడంతో పాటుగా భారతదేశంలోని స్కానియా మైనింగ్ టిప్పర్‌లకు ఏకైక ప్రతినిధిగా వారిని నియమించింది. ఈ భాగస్వామ్యం అమ్మకాలు, సేవా కార్యకలాపాలకు భారతదేశ వ్యాప్త కవరేజీని నిర్ధారిస్తుంది. స్కానియా ఇండియా ఎల్లప్పుడూ సాంకేతికత శక్తితో కూడిన పరిష్కారాలు, ఆవిష్కరణల ద్వారా నడిపించబడే స్థిరమైన రవాణా పరిష్కారాలను తీసుకురావటం పట్ల పూర్తి నమ్మకం కలిగి ఉంది. అధిక లభ్యత, పెరిగిన ఉత్పాదకత, మెరుగైన కస్టమర్ లాభదాయకతకు దారితీసే గని యొక్క క్లిష్టమైన పాయింట్‌లను గుర్తించడం, విశ్లేషించడం, నిరంతరం ఆప్టిమైజ్ చేయడం ద్వారా కంపెనీ తగిన పరిష్కారాలను అందిస్తుంది. ఈ కొత్త భాగస్వామ్యం భారతదేశంలో నెట్‌వర్క్ విస్తరణ అధునాతన కస్టమర్ మద్దతు పట్ల స్కానియా యొక్క హామీకి నిదర్శనం అని కొత్త భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ, స్కానియా కమర్షియల్ వెహికల్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ మేనేజింగ్ డైరెక్టర్ జోహన్ పి ష్లిటర్ అన్నారు. “పిపిఎస్ మోటర్స్‌తో ఇటీవల ఒప్పందంపై సంతకం చేయడం ద్వారా, భారతదేశంలోని మా మైనింగ్ టిప్పర్స్ సెగ్మెంట్‌పై దృష్టి సారించిన ప్రభావవంతమైన కూటమికి మేము పునాది వేశామని చెప్పారు.

# మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో అయితంపూడి అతలాకుతలం



**బుచ్చయ్యపేట, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలో అయితంపూడి గ్రామంలో మిచౌంగ్ తుఫాన్ ప్రభావంతో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షం కారణంగా ఊర్లో ఉన్న రోడ్లన్నీ జలమయమయ్యాయి, వరి, చెరుకు పంట నష్టాలు జరిగింది. దీనికి సంబంధించిన అధికారులు వచ్చి పంట నష్టాన్ని పరిశీలిస్తున్నారు. అలాగే గ్రామంలో కొన్ని ఇల్లు ముంపుకు గురయ్యాయి. అయితిరెడ్డి గోవింద (వికలాంగుడు), రమణ, చినబాబు, కరణం వెంకటలక్ష్మి ల ఇల్లు ల ఐదు అడుగుల అరుగు, ప్రహరీ గోడ కూలిపోయింది. ఈ వర్షం ఎంతటి తో ఆగకపోతే ఇల్లులుకి మరింత ప్రమాదం జరగనుంది. దీంతో రెవెన్యూ అధికారులు గ్రామంలో పర్యటించి బాధితులను సంబంధించిన నష్టాన్ని అంచనా వేశారు. అలాగే గ్రామంలో ప్రధాన రోడ్డు నిర్మాణంలో ఉండడంతో వరద కి రహదారిపై వర్షం నీరు ఎక్కడకక్కడే నిలిచిపోయి ఉండడంతో స్థానిక ప్రజలు కొద్దిగా ఇబ్బందికి పడుతున్నారు. వరి పంట పొలాలను స్థానిక సర్పంచి తో పాటు మండల ప్రజా ప్రతినిధులు పరిశీలించారు. అలాగే ప్రభుత్వ యంత్రాంగం త్వరగా స్పందించి పంట నష్టానికి అలాగే తుఫాను కారణంగా ప్రమాదానికి గురైన ఇల్లు కు తగు న్యాయం చేస్తారని ఆశతో ఎదురుచూస్తున్నారు.

# తుఫాన్ ప్రభావంతో నీట మునిగిన వరి,తమలపాకు పంటలు



**పాయకరావుపేట, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మీచౌంగ్ తుఫాన్ కారణంగా గత రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు మండలంలోని పలు గ్రామాల్లో వరి, తమలపాకు పంటలు నీట మునిగాయి. మండలంలోని అరట్లకోట, మంగవరం, సత్యవరం, ఎం.ఎస్. పేట,గోపాలపట్నం,కొత్తూరు తదితర గ్రామా ల్లోని వరి పంటలు, తమలపాకు తోటలు నీట మునిగాయి.నీట మునిగిన పంటలను చూసి రైతులు లబోదిబోమంటున్నారు. పంట భూముల్లో చేరుకున్న వర్షం నీటిని బయటకు పంపేందుకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేస్తున్నారు.

# సైనిక పాఠశాలలో ప్రవేశానికి దరఖాస్తులు

**విజయనగరం బ్యూరో, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** అల్ ఇండియా సైనిక స్కూల్ ప్రవేశ పరీక్ష 2024-2025 విద్యా సంవత్సరానికి ఆరవ తరగతి మరియు 9 తరగతులలో ప్రవేశం కోసం దరఖాస్తులు కోరుతున్నట్లు డి.ఆర్.ఓ అనిత ఒక ప్రకటన లో తెలిపారు. తేదీ 21.01.2024 ఆదివారం నిర్వహించు ప్రవేశ ప్రరీక్షకు నిర్ణీత పరీక్ష, ఫీజు గడుఉ తేదీ 16.12.2023 సాయంకాలం వరకు కలదని, ప్రవేశ పరీక్షకు హాజరు కాగోరు అభ్యర్థులు దరఖాస్తులను ఆన్ లైన్ ఫీజు చెల్లించి సమర్పించుకోవచ్చునని తెలిపారు. సాధారణ, జనరల్ మరియు డిఫెన్స్ మాజీ సైనికులు, ఇతర వెనుకబడిన తగరగులకు చెందిన అభ్యర్థులకు 650 రూపాయాలు, షెడ్యూల్ కులం మరియు షెడ్యూల్ తెగలకు చెందిన అభ్యర్థులు 500 రూపాయలు పరీక్ష ఫీజు ఆన్ లైన్ లో పేమెంటు గేట్ వే ద్వారా మరియు డెబిట్, క్రెడిట్ కార్డుల ద్వారా లేక ఇంటర్నెంట్ బ్యాంకింగ్ ద్వారా మాత్రమే చెల్లించాలని తెలిపారు. మీడియం, పరీక్ష సిలబస్, రిజేర్వేషన్, ఫిజు, పరీక్షా కేంద్రాలు తదితర వివరాల కోసం www.nta.ac.in వెబ్సైటును సందర్శించాలని తెలిపారు.

# అంబేద్కర్ కు ఘన నివాళి అర్పిస్తున్న సంఘ నాయకులు



**పెదబయలు, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలో బుధవారం డా, అంబేద్కర్ 77వ వర్ధంతి వేడుకలు ఘనంగా జరిగాయి. బంశెప్ జాతీయ ఉపాధ్యక్షుడు. జెండా భీమసుందర్ ఆధ్వర్యంలో బీమ్ రావు అంబేద్కర్ కు ఘనమై న నివాళులు అర్పించారు ముందుగా గిరిజన ఉద్యోగుల సంఘం మాజీ అధ్యక్షులు మర్రిచెట్టు అప్పారావు జ్యోతి ప్రజవలన చేసారు అనంతరం బాబాసాహెబ్ కు పూలమాల వేసి నివాళులు అర్పించారు. అయన భారత దేశానికీ చేసిన సేవలను పలువురు వక్తలు కొనియాడారు ఈకార్యక్రమంలో సంఘ నాయకులు జె రవి బాబు, పంచాయతీ కార్యదర్శి పలసి తిరుపతి రావు టీచర్ ఎస్ మాత్యలింగం, పలసి కొండబాబు, కూడా జానకి రం , గణపతి మాస్టారు , ప్రెస్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

# పెద్దమదుం జంక్షన్ వద్ద కోతకు గురైన ప్రధాన రోడ్డు

## ఆందోళన చెందిన ప్రయాణికులు



**మునగపాక, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మునగపాక పెద్ద మధు వద్ద బుధవారం ఉదయం రోడ్డు కోతకు గురవడంతో ఆందోళన అనకాపల్లి అచ్చుతాపురం రోడ్డుకు ఇదే ప్రధాని రహదారి కావడం, ఈ రోడ్డు కోతకు గురవడంతో ఒక్కసారిగా ప్రయాణికులు స్థానికులు ఆందోళన వెంటనే ఆర్ అండ్ బి అధికారుల కు, ఆర్డబ్ల్యూఎస్ అధికారులకు వెంటనే సమాచారం ఇవ్వడంతో ఆర్ అండ్ బి ఏ ఈ ఆంజనేయరాజు వచ్చి , గ్రామాలకు సరఫరా అవుతున్న నీటి పథకం జంక్షన్ వద్ద నీరు ఉధృతంగా రావడంతో అక్కడ రోడ్డు కోతకు గురికావడాన్ని గమనించారు. వెంటనే ఆర్ అండ్ బి అధికారులకు సమాచారం ఇచ్చి నీటి విడుదలను ఆపు చేయించడంతో నీటి ప్రవాహం తగ్గి ఈ కోతకు గురి కావడం తగ్గింది. అప్పటికే రోడ్డు గురైన ప్రాంతాన్ని గుర్తించి హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి వెంటనే రోడ్డును సరి చేయించారు. అధికారులు వెంటనే చర్యలు తీసుకోవడంతో పెద్ద సమస్య తప్పిందని స్థానికులు అందరూ ఊపిరి పీల్చుకున్నారు. సకాలంలో సమాచారం ఇవ్వడంలో మండల వైసీపీ అధ్యక్షుడు ఆడారి జనపతి అచ్చయ్య నాయుడు, ఆధార్ కాశిబాబు, మల్లవరహ నర్సింగరావులను పలువురు అభినందించారు.

# వరద ముంపులో పంటపొలాలు గ్రామాలు



**యస్ రాయవరం, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** గడచిన రెండురోజులుగా కురుస్తున్న కుండపోత వర్షానికి మండలంలోని పలు గ్రామాలలో పంట పొలాలు గ్రామాలు వరద ముంపుకు గురయ్యాయి. బుధవారం ఉదయానికి మిచౌంగ్ తుఫాను ప్రభావంతో కురిసిన వర్షాలకు చినగుమ్ములూరు, తిమ్మాపురం, కొరుప్రోలు, పెదఉప్పలం, యస్ రాయవరం తదితర రెవెన్యూ గ్రామాల పరిధిలోని వరి పంట వరదనీటిలో చిక్కుకుని ముంపునకు గురైంది.ఎక్కడ నీరు అక్కడ నిలిచిపోవడంతో చేతికొచ్చిన పంట వరద ముంపునకు గురి కావడంతో రైతాంగానికి తీరని నష్టం వాటిల్లడంతో లబోదిబోమంటున్నారు. పల్లపు గ్రామాలకు రహదారి బంద్ మండలంలోని పల్లపు గ్రామాలైన లింగరాజుపాలెం, వెంకటాపురం, పిట్లపాలెం, బంద్ అయింది. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షా లకు ఎగువ నుండి వస్తున్న వరదనీటితో మండల కేంద్రమైన యస్ రాయవరం గ్రామం నుండి లింగరాజుపాలెం మధ్యనున్న బ్రిడ్జి పైకి భారీగా వరద నీరు పారు తుండడంతో రహదారి బంద్ అయింది.ముంపు గ్రామాలలో సహాయకచర్యలు తక్షణం చేపట్టే దిశగా అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

# మీచౌంగ్ తుపానుకు దెబ్బతిన్న పంటలకు తక్షణమే ప్రభుత్వం నష్ట పరిహారం ఇవ్వాలి

## - తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి

## - మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ

**అనకాపల్లి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మీచౌంగ్ తుపాను వల్ల నష్టపోయి-న పంటకు తక్షణమే ప్రభుత్వం నష్టపరిహారం అందజేయాలని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. స్థానిక గవరపాలెం లోని తెలుగుదేశం పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు హూద్ హూద్, తిత్లి తుఫానులో నారా చంద్రబాబు నాయుడు హయాంలో వైజాగ్, శ్రీకాకుళంలోనే ఉండి క్షేత్ర స్థాయిలో పనిచేసి వెంటనే ప్రజా జీవితాన్ని పునరుద్ధరించడం గుర్తెరిగి ఉండాలన్నారు. అలాగే టీడీపి హయాంలో వరికి ఎకరాకు పంట నష్టం ఇరవై వేలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రస్తుతం వరికి ఎకరాకు 30 వేల రూపాయిల నష్ట పరిహారం ఇవ్వాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇదిలావుంటే టీడీపి హయాంలో అరటికి 30 వేలు ఇవ్వడం జరిగిందన్నారు. చెఱకు పంటకు కూడా ఎకరాకు 30 వేలు ఇవ్వాలనీ డిమాండ్ చేస్తున్నామన్నారు. ఇదిలావుంటే జీడి, మామిడి కి టీడీపి హయాంలో 30 వేలు ఇస్తే అదే వైకాపా ప్రభుత్వంలో 20వేలు ఇస్తున్నారన్నారు. అసలు వైకాపా ప్రభుత్వం ఇచ్చే పరిహారం రైతులకు న్యాయం జరగడం లేదని విమర్శించారు . తుఫాను వలన మరణించిన గేదె ఆవులకు 40 వేలు నష్ట పరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. తుఫాను బాధితులకు పునరావాసం కల్పించడంలో వైకాపా ప్రభుత్వం పూర్తిగా విఫలం అయినట్లు ఉందని ఆయన అన్నారు.

# ఒంపోలులో మా నమ్మకం నువ్వే జగన్



**మునగపాక, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** మండలంలోని ఒంపోలు సచివాలయ పరిధిలో బుధవారం ఆంధ్రప్రదేశ్ కు జగనే ఎందుకు కావాలంటేఅనే కార్యక్రమంలో భాగంగా సచివాలయపరిధిలోప్రజలకు అందించినటువంటి సంక్షేమ పథకాలు, అభివృద్ధిపథకాల బోర్డును ఆవిష్కరించారు. అనంతరం జరిగిన కార్యక్రమంలో గ్రామస్తులను, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులను ,సంక్షేమ పథకాల లబ్ధిదారులను ఉద్దేశించి మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆడారి గణపతి అచ్చియ్య నాయుడు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ మళ్ల జయలక్ష్మి ,జడ్పిటిసి పెంటకోట సోమ సత్యనారాయణలు మాట్లాడారు. అర్హులందరికీ సంక్షేమ పథకాలు ప్రతి గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేసిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని తిరిగి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సచివాలయ కన్వీనర్ పొలిమేర పూర్ణచంద్ర గణేశ్వర రావు, బొద్దపు శ్రీరామ్మూర్తి, నరాల శెట్టి సూర్యనారాయణ, ద్వారం జానకీరాము, దొడ్డి చిన్న తదితరులు పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించి ప్రతి ఒక్కరు కూడా రాబోయే రోజుల్లో జగన్మోహన్ రెడ్డి నాయకత్వాన్ని బలపరచాలని మరొకమారు జగన్మోహన్ రెడ్డి గారిని ముఖ్యమంత్రి చేసుకోవడం ద్వారా ప్రజలకు ఇటువంటి సంక్షేమ పథకాలు అన్నీ కూడా యధావిధిగా అదే విధంగా మీరందరూ కూడా సహకరించాలని నినాదాలు చేస్తూ కార్యక్రమం చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, వాలంటీర్లు, సచివాలయ కన్వీనర్లు, కన్నబాబు రాజు గారి అభిమానులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను సాధించాలంటూ పిలుపునిచ్చిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ

## - అనకాపల్లి జిల్లా అధ్యక్షులు శ్రీ బొడ్డేడ ప్రసాద్



**మునగపాక, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** రాజ్యాంగ నిర్మాత, అణగారిన వర్గాల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా మునగపాకలోని ఆయన విగ్రహానికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాద్, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జడ్పీటీసీ పెంటకోట సోంబాబు, పిఎసిఎస్ చైర్మన్ కొనపల్లి రామ్మోహన్రావులు బుధవారం పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వైసీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ మాట్లాడుతూ బడుగు బలహీనుల ఆశాజ్యోతి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను సాధించే దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ తరహా పాలన సాగిస్తుందని పేర్కొన్నారు. జడ్పీటీసీ పెంటకోట సోంబాబు మాట్లాడుతూ కులాలు, మతాలు, వర్గాలు, ప్రాంతాలు లేని సమాజ నిర్మాణమే అంబేద్కర్ ధ్యేయమని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కూడా సంక్షేమ పథకాల అమలులో కులాలు, మతాలు ప్రాంతాలు, రాజకీయాలకతీతంగా అర్హత ఒకటే ప్రామాణికంగా అమలు చేస్తున్నారని చెప్పారు. ఎంపీపీ మళ్ల జయలక్ష్మి మాట్లాడుతూ అంబేద్కర్ గారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని ఆయన అడుగుజాడల్లో నడవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీటీసీలు బి గణేష్, సూరిశెట్టి రాము, వైసిపి మండల శాఖ అధ్యక్షుడు ఆడారి గణపతి అచ్చయ్య నాయుడు, రాజన బుజ్జిబాబు, పిల్లి అప్పారావు, ఆడారి కాశి బాబు, పొలిమేర గణేష్, బి మహేష్ శివ తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి అనకాపల్లి పార్లమెంటు కార్యాలయంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ వర్ధంతి కార్యక్రమం



**అనకాపల్లి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** స్థానిక రింగ్ రోడ్డు లోని తెలుగు దేశం పార్టీ పార్లమెంటు కార్యాలయంలో బుధవారం బాబా సాహెబ్ అంబేద్కర్ 67 వర్ధంతి కార్యక్రమం ఆ పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగజగ దీష్ మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ ప్రముఖ భారతీయ న్యాయవాదని, ఆర్థిక శాస్త్రవేత్త, సంఘ సంస్కర్త, అంటరానితనం, కుల నిర్మూలన కోసం ఎంతో కృషి చేశారని నాగ జగదీష్ అన్నారు. స్వాతంత్ర్య భారతదేశపు మొట్టమొదటి కేంద్ర న్యాయశాఖ మంత్రిగా రాజ్యాంగ శిల్పిగా పనిచేశారని, అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని నేడు భారతదేశం అంతా ఆచరిస్తున్నారని ఆ మహనీయులు ఆశయాలను మనమందరం ఆచరించి సమాజానికి సేవ చేయాలని నాగ జగదీష్ పార్టీ కోరారు. ఈ కార్యక్రమంలో కుప్పిల జగన్, సాలాపు నాయుడు, బుద్ధ భువనేశ్వర్రావు, దాడి వేణు, విల్లూరి సత్తిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మెలియాపుట్టి మార్కెట్ యార్డ్ సమీపంలో పెద్దపులి సంచారం



**మెలియాపుట్టి, డిసెంబర్ 6, మేజర్‌న్యూస్:** స్థానిక మండల కేంద్రంలో మార్కెట్ యార్డ్ సమీపంలో బుధవారం పెద్ద పులి సంచరిస్తున్నట్లు పలువురు ఆందోళన వ్యక్తం చేశారు. ఈ మేరకు పాతపట్నం అటవీ అధికారులకు సమాచారం ఇవ్వడంతో హుటాహుటిన అధికారులు సంఘటన స్థలాన్ని చేరుకొని వారు పాదముద్రలు గమనించి ఇది పులి జాడ కాదని అది దుమ్మలగుండుగా నిర్ధారించి భయాందోళన చెందన అవసరం లేదని ప్రస్తుతం పెద్దపులి జడ కనబడడం లేదని భయపడవలసిన పనిలేదని ప్రజలకు తెలియజేశారు.ఈ సంఘటనలో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్, ముల్లేటి శ్రీనివాస్ ఆచారి, పట్నాన ఈశ్వరరావు బసవ రమణమూర్తి తదితరులు ఉన్నారు.

